## ధనుష్ 'రాయన్' నుంచి ట్రైలర్ అప్‌డేట్




తమిళ నటుడు ధనుష్ స్వీయ దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం రాయన్ సందీప్ కిషన్, మలయాళం నటుడు కాళిదాస్ జయరాం ఈ చిత్రంలో కీలక పాత్రల్లో నటిస్తున్నారు. ఇప్పటికే మూవీ నుంచి ఫస్ట్ లుక్‌తో పాటు పాటలు విడుదల చేయగా.. ఆకట్టుకు న్నాయి. ఇక ఈ సినిమాను జూలై 26న ప్రేక్షకుల ముందుకు తీసుకురా నున్నట్లు చిత్రయూనిట్ ప్రకటించింది. విడుదల తేదీ దగ్గరపడటంతో ట్రైలర్ అప్‌డేట్ ఇచ్చారు మేకర్స్. ఈ సినిమా ట్రైలర్‌ను జూలై 16న విడుదల చేయబోతున్నట్లు ప్రకటించారు.ఈ చిత్ర కథ విషయానికి వస్తే.. అతనో సాధారణ వ్యక్తి. మద్రాస్‌లోని ఓ హోటల్‌లో చెఫ్‌గా పనిచేస్తుంటాడు. కానీ అతని గతం మాత్రం పగతో రగిలిపోతుంటుంది. ప్రతీకారం తీర్చుకునే సమయం కోసం దురుచూస్తుంటాడు. ఇంతకి ఆ వ్యక్తి ప్రతీకారం ఎవరి మీద? పేరు మోసిన గ్యాంగ్‌స్టర్ అయిన అతను హోటల్‌లో చెఫ్‌గా ఎందుకు పనిచేయాల్సి వచ్చింది?

ఈ ప్రశ్నలకు సమాధానం దొరకాలంటే 'రాయన్' సినిమా చూడాల్సిందే అని చెబుతోంది చిత్ర బృందం.ఈ సినిమా తమిళం, తెలుగు, మలయాళ, కన్నడ భాషల్లో విడుదల కానుంది. ఈ చిత్రంలో అపర్ణ బాలమురళి, విష్ణువిశాల్, దుషారా విజయన్, సెల్వ రాఘవన్, ఎస్‌జే సూర్య కీలక పాత్రలు పోషిస్తున్నారు.



### అంజలి ఎవరిపై ప్రతీకారం తీర్చుకోవాలో..? హాట్ టాపిక్‌గా బహిష్కరణ

ఇటీవలే గాంగ్స్ ఆఫ్ గోదావరి సినిమాతో డిఫరెంట్ రోల్‌లో మెరిసింది రాజోలు సుందరి అంజలి. తెలుగు, తమిళం భాషల్లో సూపర్ ఫ్యాన్ పాలోయింగ్ ఉన్న ఈ భామ తాజాగా బహిష్కరణ వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకొస్తుందని తెలిసిందే. ఇటీవలే ట్రైలర్ కూడా విడుదల చేశారు మేకర్స్. మంచోడు చేసే మొదటి తప్పేంటో తెలుసా..? చెడ్డోడి చరిత్ర తెలుసుకోవడమే.. మనసే ఏమంటుందయ్యా అని అడిగితే ఇంకా కొత్త రుచులేమైనా ఉంటే బాగుంటుందనిపిస్తుంది.. అంటూ సాగే డైలాగ్స్‌తో మొదలైంది ట్రైలర్.బాగా నచ్చాలి.. పిచ్చి ఉండాలి రా మనిసంటే.. ప్రేయసి గురించి చెప్తుంటాడు హీరో (శ్రీ తేజ్). లోకంలో ప్రతీ యుద్ధం స్వార్థంతోనే మొదలవుతుందని విలన్ అంటున్నాడు. ఈ డబ్బు కోసమేనా ఇంకా ఇక్కడున్నావ్ అని అంజలిని అడిగితే.. ఈ డబ్బు కోసం నేనిన్ని రోజుల ఇక్కడున్నానుకుంటున్నావా..? అసలు మీ ఊళ్లో ఎలాంటి మనుషులున్నారో నీకు తెలుసా..? అని ప్రియుడిని అడుగుతుంది అంజలి. మా కాళ్ల కింద బతకడానికి మా పక్కలో నలగడానికి పుట్టినోళ్లే మీరు అంటూ సాగుతున్న సంభాషణలు సినిమా అగ్రవర్ణాలు అణగారిన వర్ణాల మీద చూపించే వివక్ష నేపథ్యంలో ఉండబోతుందని హింట్ ఇచ్చేస్తున్నాయి. ఇంతకీ అంజలికి ఎలాంటి అన్యాయం జరిగింది.. దీనికి ఎలా ప్రతీకారం తీసుకుందనే నేపథ్యం వెబ్ సిరీస్‌లో చూపించబోతున్నట్టు తెలియజేశారు మేకర్స్.పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం జీ 5లో జులై 19 నుంచి స్ట్రీమింగ్ కానుంది బహిష్కరణ. ఈ ప్రాజెక్ట్‌ను జీ5, పిక్సల్ పిక్చర్స్ ఇండియా సంయుక్తంగా తెరకెక్కించాయి. అంజలి బోల్డ్ అవతార్‌తో సాగుతున్న నిలుస్తోంది.



## అక్షయ్‌కుమార్-సూర్య సర్ఫిరా వసూళ్లు ఎంతంటే..?




బాలీవుడ్ స్టార్ హీరో అక్షయ్‌కుమార్ ( ప్రధాన పాత్రలో నటించిన చిత్రం సర్ఫిరా సుధా కొంగర -సూర్య కాంబోలో తెరకెక్కిన సూరారై పోట్రు (ఆకాశం నీ హద్దురా)కు హిందీ రీమేక్‌గా విడుదలైంది. సూర్య కీలక పాత్రలో నటించిన ఈ మూవీ జులై 12న గ్రాండ్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా కలక్షన్లకు సంబంధించి ఇంట్రస్టింగ్ వార్త బయటకు వచ్చింది.సర్ఫిరా చిత్రం ఓపెనింగ్ డేన రూ.2.5 కోట్లు వసూళ్లు రాబట్టగా.. రెండో రోజు వసూళ్లు రూ.4.5 కోట్లకు చేరుకున్నాయి. ఈ లెక్కన రెండు రోజుల్లో కలెక్షన్లు మొత్తం రూ.7 కోట్లకు చేరుకుంది. ఇక సెలవు రోజైన ఆదివారం కలెక్షన్లు ఆశాజనకంగా ఉండే అవకాశాలున్నాయని ట్రేడ్ పండితులు అంచనా వేస్తున్నారు. ఈ చిత్రం పరేశ్ గోస్వామి పాత్రలో మరోసారి పరేశ్ రావల్ నటించాడు. ఈ చిత్రాన్ని అబండెన్షియా ఎంటర్‌టైన్‌మెంట్, సూర్య హోం బ్యానర్ 2డీ ఎంటర్‌టైన్‌మెంట్, కేప్ ఆఫ్ గుడ్ ఫిలిమ్స్ సంయుక్తంగా తెరకెక్కించాయి. తనిష్క్ బాగ్చీ, జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందించారు.

## కరటక దమనక రివ్యూ - వెరైటీ టైటిల్‌తో వచ్చిన శివరాజ్‌కుమార్

# యాక్షన్ మూవీ ఎలా ఉందంటే?

శివరాజ్‌కుమార్, ప్రభుదేవా హీరోలుగా నటించిన కన్నడ మూవీ కరటక దమనక అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతోంది. ఈ యాక్షన్ మూవీకి యోగరాజ్ భట్ దర్శకత్వం వహించాడు.కరటక దమనక రివ్యూ కన్నడ అగ్ర హీరో శివరాజ్‌కుమార్ ప్రభుదేవా హీరోలుగా నటించిన కరటక దమనక మూవీ ఇటీవల అమెజాన్ ప్రైమ్ ఓటీటీలో రిలీజైంది. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిన ఈ సినిమాకు యోగరాజ్ భట్ దర్శకత్వం వహించాడు. ప్రియా ఆనంద్, నిశ్వికా నాయుడు హీరోయిన్లుగా నటించారు. ఈ కన్నడ మూవీ ఎలా ఉందంటే?కరటక దమనక కథ...విరూపాక్ష (శివరాజ్‌కుమార్), బసవరాజు (ప్రభుదేవా) మోసాలు చేస్తూ బతుకుతుంటారు. తమ మాయ మాటలతో ఎదుటివారిని ఈజీగా బురిడీ కొట్టిస్తూ పబ్బం గడుపుతుంటారు. ఓ మినిస్టర్‌ను బోల్తా కొట్టించబోయి జైల పాలు అవుతారు విరూపాక్ష, బసవరాజు.వారు ఉండే జైలుకు సీఏం చెకింగ్ కోసం వస్తుండటంతో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా జైలర్ (రాక్‌లైన్ వెంకటేష్) జాగ్రత్తపడుతుంటాడు. అదే టైమ్‌లో ఓ ఖైదీ ఆత్మహత్యకు ప్రయత్నిస్తాడు.తమ మాటల గారడీతో ఆ ఖైదీని విరూపాక్ష, బసవరాజు కాపాడుతారు. విరూపాక్ష, బవసరాజులను జైలర్ ఓ పని కోసం నందికోలూరు అనే ఊరికి పంపిస్తాడు. కరువుకాటకాలతో ఊరిలోని ప్రజలందరూ వలసపోవడంతో కొద్ది మందే ఊరిలో ఉంటారు. ఎమ్మెల్యే (రంగాయన రఘు) కూడా ఊరి ప్రజలపై కక్ష గట్టి మంచి నీటి ట్యాంకర్లు కూడా రాకుండా అడ్డుపడుతుంటాడు.నందికోలూరుకు బసవరాజు, విరూపాక్షలను జైలర్ ఎందుకు పంపించాడు? ఊరి జాతరను నిర్వహిస్తామని ఎమ్మెల్యేతో చేసిన ఛాలెంజ్‌లో విరూపాక్ష, బసవరాజు విజయం సాధించారా? వలస వెళ్లిన ప్రజలను తిరిగి ఊరికి రప్పించేందుకుఈ ఇద్దరు మిత్రులు వేసిన ప్లాన్ ఏమిటి?ఊరి పెద్ద రామన్నకు (తనికెళ్ల భరణి) జైలర్‌కు ఉన్న సంబంధం ఏమిటి? విరూపాక్షను ప్రేమించిన కుసిమి (ప్రియా ఆనంద్) ఆమెను పెళ్లిచేసుకున్నాడా? బసవరాజు ప్రియురాలు




కెంపీని (నిశ్వికా నాయుడు) ఊరి ప్రజలు ఎందుకు ద్వేషించారు? అన్నదే కరటక దమనక మూవీ కథ.వెరైటీ టైటిల్ కరటక దమనక ఈ ఏడాది కన్నడంలో టైటిల్‌తోనే అభిమానుల్లో ఆసక్తిని రేకెత్తించింది. వెరైటీ టైటిల్‌తో తెరకెక్కిన ఈ మూవీలో కన్నడ అగ్ర నటుడు శివరాజ్‌కుమార్‌తో పాటు ప్రభుదేవా హీరోలుగా నటించడంతో డెఫినెట్‌గా సినిమాలో ఏదో ఒక కొత్తదనం ఉండొచ్చని అభిమానులు అనుకున్నారు. కానీ టైటిల్‌లో ఉన్న వైవిధ్యత, క్రియేటివిటీ సినిమాలో భూతద్ధం పెట్టి వెతికిన కనిపించదు.ఇరవై ఏళ్ల క్రితం కథ...సోషల్ మెసేజ్‌కు కమర్షియల్ హంగులను మేళవించి దర్శకుడు యోగరాజ్ భట్ కరటక దమనక మూవీని తెరకెక్కించాడు. కరువుకాటకాలతో అల్లాడిపోతున్న ఓ ఊరిని ఇద్దరు ఖైదీలు ఎలా బాగు చేశారు అన్నదే ఈ మూవీ కథ. ఈ కథను నేటి తరానికి కనెక్ట్ అయ్యేలా చెప్పలేకపోయారు దర్శకుడు. రాతలోనే కాదు తీతలో కూడా ఈ సినిమా 1990, 2000 దశకంలో వచ్చిన సినిమాలను గుర్తుచేస్తుంది. 20 ఏళ్ల క్రితం రావాల్సిన సినిమాను ఇప్పుడు చేసిన ఫీలింగ్ కలుగుతుంది.నవ్వించని కామెడీ...ఊరిని బాగు చేయడం కోసం హీరోలు చేసే ప్రయత్నాలు మొత్తం సిల్లీగా ఉంటాయి. ఒక్క సీన్ మెప్పించదు. ఖైదీలైన హీరోలు ఒక్కసారిగా ఎలా మంచివారు అయ్యారన్నది కన్విన్సింగ్‌గా దర్శకుడు చెప్పలేకపోయాడు. హీరోల ఇద్దరి లవ్ స్టోరీలను, విలన్ ట్రాక్‌ను కామెడీగానే సినిమాలో చూపించాలని అనుకున్నప్పుడు ఆ సీన్స్ అయినా బాగా రాసుకోవాల్సింది. ఒక్క కామెడీ సీన్ కూడా నవ్వించదు.షోలే నుంచి ఇన్‌స్పైర్...బాలీవుడ్ కల్ట్ క్లాసిక్ మూవీ షోలే నుంచి ఇన్‌స్పైర్ అయ్యి హీరోల పాత్రలను దర్శకుడు రాసుకున్నాడు. కరటక, దమనక పాత్రల్లో శివరాజ్‌కుమార్, ప్రభుదేవా అవుట్‌డేటెడ్ స్టోరీని తమ కామెడీ టైమింగ్‌తో నిలబెట్టేందుకు చాలా కష్టపడ్డారు. కథలో బలం లేకపోవడంలో వారి కష్టం వృథాగానే మారింది. ఓ పాటలో శివరాజ్‌కుమార్, ప్రభుదేవా డ్యాన్స్ స్టెప్స్ ఆడియెన్స్‌ను అలరిస్తాయి.తెలుగు యాక్టర్ తనికెళ్లభరణి ఊరి పెద్దగా ఫుల్ లెంగ్త్ రోల్‌లో కనిపించాడు. హీరోయిన్లు ప్రియా ఆనంద్, నిశ్వికా నాయుడు పాత్రల గురించి సినిమాలో చెప్పుకోవడానికి పెద్దగా ఏం లేదు. విలన్‌గా పి. రవిశంకర్ మేనరిజమ్స్ డిఫరెంట్‌గా ఉన్న కామెడీ మాత్రం వర్కవుట్ కాలేదు.కథ లేకుండా స్టార్లు సినిమా చేసినా.

## బాలీవుడ్ నటులకు రూ.2 కోట్ల వాచీలను సర్?ప్రైజ్? గిఫ్ట్ ఇచ్చిన అనంత్ అంబానీ



ఆసియాలోనే అత్యంత ధనవంతుడు రిలయన్స్ అధినేత ముకేశ్? అంబానీ చిన్న కూమారుడు అనంత్ పెళ్లి వేడుక అంగరంగ వైభవంగా జరిగిన విషయం తెలిసిందే. తన చిన్ననాటి స్నేహితురాలు రాధిక మర్చంట్‌తో కలిసి అనంత్ శుక్రవారం ఏడడుగులు వేశాడు. ముంబైలో జరిగిన ఈ వేడుకకు రాజకీయ, సినీ, క్రీడా రంగాలకు చెందిన ప్రముఖులు హాజరయ్యారు. అయితే ఈ వేడుకకు వచ్చిన బాలీవుడ్ నటులతో పాటు పలువురు సినీ రాజకీయ ప్రముఖులకు భారీ బహుమతిని ఇచ్చాడు అనంత్ అంబానీ.తన వెడ్డింగ్‌కు హాజరైన అత్యంత సన్నిహితులకు అనంత్ అంబానీ ఖరీదైన వాచీలను గిఫ్ట్?గా ఇచ్చి సర్?ప్రైజ్ చేశారు. అడెమార్స్ పిగ్యుట్ బ్రాండ్‌కు చెందిన ఈ వాచీ ధర సుమారు రూ.1.5 కోటి- రూ.2 కోట్ల దాకా ఉంటుందని సోషల్ మీడియాలో ప్రచారం సాగుతోంది.

ఇక ఈ వాచీలు అందుకున్న వారిలో బాలీవుడ్ హీరోలు సల్మాన్ ఖాన్, షారుక్ ఖాన్, రణ్‌వీర్ సింగ్ తదితరులు ఉన్నారు. కాగా తన పెళ్లికి అనంత్ అంబానీ రూ.54 కోట్ల వాచీ ధరించినట్లు వార్తలు వైరల్ అవుతున్నాయి.

## 139 శాతం పెరిగిన కల్కి 2898 ఏడీ కలెక్షన్స్..

# నిర్మాతకు 106 కోట్ల లాభాలు



ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్ నటించిన కల్కి 2898 ఏడీ చిత్రం శనివారం నాడు 139% బాక్సాఫీస్ కలెక్షన్స్ పెరిగాయి. జూలై 13న వచ్చిన కలెక్షన్స్‌తో ఇండియాలో కల్కికి రూ. 567.7 కోట్ల నెట్ వసూళ్లు వచ్చాయి.139 శాతం పెరిగిన కల్కి 2898 ఏడీ కలెక్షన్స్.. నిర్మాతకు 106 కోట్ల లాభాలు ప్రభాస్ నటించిన కల్కి 2898 ఏడీ మూవీ జూన్ 27న విడుదలైన 17 రోజులు పూర్తి చేసుకుంది. కల్కి 2898 ఏడీ సినిమా 17వ రోజున ఇండియాలో రూ. 14.35 కోట్ల ఇండియా నెట్ కలెక్షన్లను సాధించినట్లు సమాచారం. అయితే, గత వారంతో పోలిస్తే జూలై 13న (శనివారం) బాక్సాఫీస్ వద్ద కల్కి కలెక్షన్స్ 139 శాతం పెరిగాయి. దీంతో కల్కి 2898 ఏడీ విడుదలైనప్పటి నుంచి అంటే 17 రోజుల్లో తెలుగు, తమిళం, హిందీ, మలయాళం తదితర భాషల్లో కలిపి ఇండియాలో కల్కి వసూళ్లు రూ. 567.7 కోట్ల మార్కును దాటాయి.ఈ 567.7 కోట్లల్లో తెలుగు నుంచి రూ. 260.35 కోట్లు, తమిళం నుంచి 32.7 కోట్లు, హిందీ నుంచి రూ. 245 కోట్లు, కర్ణాటక నుంచి 4.75 కోట్లు, మలయాళం నుంచి రూ. 20.9 కోట్లు వచ్చాయి. అలాగే 17వ రోజున వచ్చిన రూ. 14. 35 కోట్లల్లో తెలుగు నుంచి 4.85 కోట్లు, తమిళనాడు నుంచి 35 లక్షలు, హిందీ నుంచి రూ. 8.3 కోట్లు, కన్నడ నుంచి 2 లక్షలు, మలయాళం నుంచి 65 లక్షలుగా ఉన్నాయి.అలాగే ఇప్పటివరకు కల్కి సినిమాకు ఓవర్సీస్‌లో రూ. 117.05 కోట్లు వచ్చినట్లు ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఇదిలా ఉంటే, కల్కి 2898 ఏడీ సినిమాకు 16 రోజుల్లో వరల్డ్ వైడ్‌గా వెయ్యి కోట్లు వచ్చినట్లు మేకర్స్ అధికారికంగా ప్రకటించిన విషయం తెలిసిందే. అయితే, కల్కి నిర్మాతలకు ఇప్పటి వరకు రూ. 106.3 కోట్ల లాభాలు వచ్చినట్లు సమాచారం.

దాంతో కల్కి 2898 ఏడీ సినిమా బ్లాక్ బస్టర్ హిట్ స్టేటస్ సొంతం చేసుకుంది. నాగ్ అశ్విన్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో ప్రభాస్, దీపికా పదుకొణె, అమితాబ్ బచ్చన్, దిశా పటానీ, కమల్ హాసన్ ప్రధాన పాత్రల్లో నటించారు. పోస్ట్ అపోకలిప్టిక్ తర్వాత మానవ మనుగడ ఎలా ఉంటుందనే కాన్సెప్టుతో తెరకెక్కిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద ఇటీవల విడుదలైన ఇండియన్ 2, సర్ఫిరా కంటే మెరుగ్గా ఉంది. ఇక కల్కి 2898 ఏడీ సినిమాకు 18వ రోజున అంటే ఇవాళ ఇండియాలో రూ. 3.83 కోట్లకైపైగా నెట్ కలెక్షన్స్ వచ్చే అవకాశం ఉందని ట్రేడ్ అనలిస్టులు అంచనా వేశారు.కాగా, రూ. 600 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కిన కల్కి 2898 ఏడీ చిత్రం జూన్ 27న ప్రపంచవ్యాప్తంగా తెరకెక్కించారు.

## మంచు విష్ణు కన్నప్పలో శరత్ కుమార్ పాత్ర ఇదే..



టాలీవుడ్ యాక్టర్ మంచు విష్ణు లీడ్ రోల్‌లో నటిస్తోన్న చిత్రం కన్నప్ప తొలి పాన్ ఇండియా సినిమాగా వస్తున్న ఈ చిత్రాన్ని బాలీవుడ్ దర్శకుడు ముఖేశ్ కుమార్ సింగ్ డైరెక్ట్ చేస్తున్నాడు. కన్నప్పలో గ్లోబల్ స్టార్ ప్రభాస్, కలెక్షన్ కింగ్ మోహన్‌బాబు, మోహన్ లాల్, నయనతార, మధుబాల, శరత్‌కుమార్, శివరాజ్‌కుమార్ కీలక పాత్రలు పోషిస్తు న్నారు.ఇప్పటికే విడుదల చేసిన టీజర్, పోస్టర్లకు మంచి స్పందన వస్తోంది. తాజాగా మూవీ నుంచి ఈ చిత్రంలో శరత్ కుమార్ పాత్రలో నటిస్తోండగా.. ఫస్ట్ లుక్ విడుదల చేశారు. ఖడ్గాలు చేతిలో పట్టుకొని పోరుకు రెడీ అంటున్న లుక్‌లో రౌద్రరూపం శరత్‌కుమార్.

Owner, Editor, Printed & Published : Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District -500098. Telangana. Printed at S.A Printers,D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District -500098, Telangana, RNI NO : TELTEL/2023/86487 Cell: 8125972476. website : quicktodaynews.com .com, e-mail : quicktodaynews@gmail.com